

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



బాపూజీకి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

**మేడ్చల్, సెప్టెంబరు 27. ప్రభాతవార్త ః** గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ పాలక వర్గ సభ్యులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, బాల్‌రాజ్, శ్రీనివాస్ యాదవ్, హేమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, కోఆప్షన్ సభ్యుడు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డుకు నిధులు మంజూరు చేయాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతివార్డుకు రూ.20 లక్షలు మంజూరు చేయించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నారాయణగార్డెన్ నుంచి ఎదులాబాద్‌రోడ్డు వైన్స్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడంతో పాటు వార్డుకు 20 లక్షల చొప్పున ఇవ్వాలని కోరారు. ఈమేరకు మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసుకుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని వజ్రేశ్‌యాదవ్ హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కౌన్సిలర్లు బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, విబి.వెంకటనారాయణ, నాయకులు కేశవపట్నం అంజనేయులు, శశిధరణ్, గోపాల్‌గౌడ్, నర్సింగ్‌రావు, సిరాజుద్దిన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డిలు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, సెప్టెంబరు 27 :** ప్రకృతిని ఆరాధిస్తూ.. పుడమితల్లి గొప్పదనాన్ని కీర్తిస్తూ మురిసిపోయే క్షణాలకు వేదిక.. తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా భావించే బతుకమ్మ పండగ అని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో బుగ్గారెడ్డి గార్డెన్‌లో ఎన్‌ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు పెద్దఎత్తున మహిళలు, విద్యార్థినులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ ముదిరాజ్, కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, మహిళా నాయకురాలు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళ సోదరీమణులతో బతుకమ్మ ఆటాపాటల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకురాలు నాగమణి, వర్ష లక్ష్మణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సోలీపూర్ రాజేష్ గౌడ్, సాయి వంశీ, అర్జున్, నవీన్, ప్రదీప్, నరేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పదవి కోసం.. నేతల కుస్తీ

### మేడ్చల్‌లో కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

**మేడ్చల్, సెప్టెంబరు27. ప్రభాతవార్త ః** మేడ్చల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకమైన నామినేటెడ్ పదవిగా పేర్కొంటున్న మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ పదవికి కాంగ్రెస్ పార్టీ నాయకుల మద్య తీవ్ర పోటీ నెలకొన్నది. గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో అధికారంలో ఉండగా ఆ పార్టీ నాయకులే మార్కెట్ కమిటి చైర్మన్ పదవిలో చెలామణి అయ్యారు. ప్రస్తుతం బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేనే ఉన్నప్పటికినీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా మేడ్చల్ నియోజకవర్గంలో తమ పార్టీ సత్తా చాటుకోవడానికి కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటి పదవుల కోసం తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్నారు. మేడ్చల్‌లో ఎమ్మెల్యే పదవిలో బిఆర్ఎస్ నేత ఉండగా ఎంపీగా బిజెపి నేత ఉన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి ప్రోటోకాల్ నాయకుడు లేకపోవడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవే ప్రస్తుతం ముఖ్య భూమిక పోషించనుంది. దీంతో ఆ పదవికి గాను గట్టిపోటీ నెలకొని ఆశావాహులు అధికసంఖ్యలో పైరవీలు మొదలు పెట్టారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మార్కెట్ కమిటీలను రద్దు చేసిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమించేందుకు నోటిఫికేషన్ జారి చేయడంతో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కుంచుకునేందుకు అధికార పార్టీ నేతలు ప్రయత్నాలు ముమ్మురం చేయడమే కాకుండా తమకే కేటాయించాలని బహిరంగంగా పేర్కొంటున్నారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ పరిధిలో మేడ్చల్, శామీర్‌పేట, కీసర, కుత్బుల్లాపూర్, మూడుచింతలపల్లి, కాప్రా, నిజాంపేట మండలాలను కలుపుతూ కొత్త కమిటీని వేయనున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి ఎమ్మెల్యేల సహకారంతో వారి అనుచరులకు చైర్మన్ పదవి ఇప్పించడంతో మేడ్చల్, ఉమ్మడి శామీర్‌పేట మండలాల పరిధి బిఆర్ఎస్ నాయకులే ఆ పదవిని దక్కించుకున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో అధికార పార్టీ నాయకులు పదవిని ఆశిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ సాగు చేపడుతున్న ప్రాంతాల వారికి ఈ పదవిని ఇవ్వాలనే వాదనలు వినిపిస్తున్న నేపద్యంలో మేడ్చల్, శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండల నాయకుల్లో పోటీ తత్వం పెరిగింది. కాగా పార్టీ సీనియర్ నాయకులు ఇప్పటికే పలువురి పేర్లను అధిష్టానానికి పంపినట్లు ప్రచారం జరుగుతున్నది. దీంతో పార్టీకి అందించిన సేవలను గుర్తించి తమకు ఈ అవకాశం కల్పించాలని పలువురు నాయకులు పైరవీలు సాగిస్తున్నట్లు తెలిసింది.

**ఆశావాహుల పైరవీలు**

మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శామీర్‌పేట మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మూడుచింతలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహ్మ యాదవ్‌లు ఈ పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ పదవి తమకే వస్తుందని శంకర్ గౌడ్, నర్సింహ్మ యాదవ్‌లు పేర్కొంటుండగా ఆపద సమయంలో పార్టీ కోసం పని చేసి సేవలు అందించిన తమకు ఈ అవకాశం ఇవ్వాలని రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు కోరుతున్నారు. అధికారం లేనపుడు పార్టీ వెన్నంటి ఉండి, అహర్నిశలు కష్టపడి ఎన్నికల సమయంలో అభ్యర్థులు గెలుపుకోసం పని చేసిన తమను పార్టీ గుర్తించాలని వారు ప్రయత్నం చేస్తున్నారు. కాగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిల నిర్ణయం మేరకు అభ్యర్థి ఎంపిక ఉండనున్నట్లు జరుగుతున్న ప్రాచారంలో వారిని మక్కువ చేసుకునేందుకు నాయకులు పైరవీలు చేస్తూ తమకే కేటాయించాలని బహిరంగంగా కూడ కోరుతున్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఈ పదవి ఎవరికి దక్కనుందో వేచి చూడాల్సిందే.



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సాంబశివరావు, ఎంపిడిఓ గీత

## నాణ్యమైన భోజనం అందించాలి

### డిఆర్‌డిఓ సాంబశివరావు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి-డిఆర్‌డిఓ ఎం.సాంబ శివరావు అన్నారు. ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఘట్‌కేసర్ ఎంపిడిఓ ఎల్.గీతారెడ్డితో కలిసి సందర్శించారు. స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి నిర్వహకులతో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై పలు సూచనలు చేశారు. బోరు మరమ్మత్తు పనులను వారు పరిశీలించారు. స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టవలసిన వివిధ కార్యక్రమాలను తెలియజేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో స్వచ్ఛతాహిసేవ అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు.

# లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ శశాంక, తదితరులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు యువజన సంఘాలు, ఆయా పార్టీ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సాయుధ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. జిల్లాల కలెక్టర్ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కె.శశాంక్, జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డితో పాటు పలు నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలతో పాటు ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన తెలంగాణ ఉద్యమంలో, సాయుధ పోరాటంలో చేసిన పోరాట పఠిమను గుర్తుచేశారు. కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, ఆయన సేవలు తెలంగాణ యువతకు స్పూర్తి దాయకమని పలువులు ఎమ్మెల్యేలు కొనియాడారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, ఆర్కేపూరం, మీర్పేట్, చేవెళ్ల, శేరిలింగంపల్లితో పాటు ఆయా మండలాలు, మున్సిపాలిటీల్లో కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళుర్పించారు.

**లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం : కలెక్టర్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** స్వరాష్ట్రం కోసం తన పదువులను సైతం తృజించిన మహానియుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.శుక్రవారం కొండా బాపూజీ 109వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీజీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఏఓ సునీల్ నాతాని, బిసి వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ కేషరాం, తెలంగాణ రాష్ట్ర బిసి ఫ్రెంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్, బీసీ ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

**మహేశ్వరంలో..**

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి పురస్కరించుకుని మహేశ్వరంలో పద్మశాలి అధ్యక్షులు భీమనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి పండ్లు, స్వీట్లు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి మనోహర్ మాట్లాడుతూ... కొండ లక్ష్మణ్ బాపూజీని గుర్తుచేసుకుంటూ ఆయన ఆశయాలను సాధించాలని, ఆయన అడు గుజాడల్లో నడవాలని పద్మశాలి సంఘం సభ్యులు కోరడం జరిగింది.

**వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో..**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభా తవార్త :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమకారుడు,బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి,స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని,ప్రతి ఒక్కరూ ఆయనను స్పూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికా రికంగా నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా అదరపు కలెక్టర్(స్థానిక సమస్తులు) సుధీర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడుగా తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొం డా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అదికారి ఉపేందర్,డిపిఆర్ఓ చెన్నమ్మ,ఏపిఆర్ఓ బి.ప్రభాకర్,4వ వార్డు కౌన్సిలర్ దత్తు,వివిధ సంఘాల నాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న అధికారులు



కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నేతలు

**షాద్‌నగర్ పట్టణ పరిధిలో..**

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబరు 27, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని ఆయన ఉద్యమాల ఊపిరి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ కొనియాడారు. అదేవిధంగా షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... మూడు దశల ఉద్యమాలకు ఊపిరిలూదిన కొండా లక్ష్మణ్ బాపూజీ విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిజాం నవాబు నిరంకుశ పాలనపై అలుపెరుగని పోరాటం చేశారంటూ కీర్తించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు స్థానిక మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్ తదితర నేతలతో కలిసి వారు హాజరయ్యారు. బాపూజీకి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ... దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేల ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమాలతో పాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించారని గుర్తు చేసుకున్నారు. అనంతరం సీఎం పదవి కోసం పీవీ నర్సింహ్మారావుతో పోటీపడ్డారని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోట జనార్ధన్, వర్కింగ్ ప్రసిడెంట్ ఒగ్గుకిషోర్, ప్రముఖులను చేనేత వస్త్రాలతో సత్కరించారు. జయంతి వేడుకల్లో ప్రధాన కార్యదర్శి చెన్నా బాల్‌రాజ్, బాస రాజేందర్, నరేందర్, దాస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శామీర్‌పేటకు రాష్ట్రపతి రాక

### ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ గౌతమ్



ఏర్పాట్లను పర్యవేక్షించిన మేడ్చల్ కలెక్టర్ గౌతమ్, ఉన్నతాధికారులు

**శామీర్‌పేట, మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త** : శామీర్‌పేటలోని నల్సార్‌లా యూనివర్సిటీలో శనివారం జరగనున్న 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ముఖ్య అదితిగా విచ్చేస్తున్నందున మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండల కేంద్రంలోని శామీర్‌పేట నల్సార్ లా యూనివర్సిటీని ఆయన రాష్ట్రపతి 28న (శనివారం) రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. దీనికి సంబంధించి పోలీసు సెక్యూరిటీ వింగ్ ఉన్నతాధికారులు ఎస్‌పి రామకృష్ణ కూడ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించటం జరుగుతుంది. నల్సార్‌లా యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్లు ఏర్పాట్ల గురించి నల్సార్ వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావును కలెక్టర్ గౌతమ్ అడిగి తెలుసుకున్నారు. నల్సార్ స్నాతకోత్సవ కార్యక్రమం ఆడిటోరియంలో నిర్వహిస్తున్నందున సిట్టింగ్, లైటింగ్‌ను,పిఏ సిసట్టమ్‌ను, డయాస్‌ను, భద్రత ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగ రోడ్డు మరమ్మతు పనులు, రెడ్‌కార్పెట్స్, నిరంతర విద్యుత్ సరఫరా, పుష్పలంకరణ, వైద్య శిబిరాలు ఏర్పాటు, అంబులెన్స్, మొబైల్ టాయిలెట్స్, పాసులు, సంబంధిత శాఖల అధికారులు చేస్తున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లలో అవసరమైన వాటిలో చేర్పులు, మార్పులు కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ వెంట కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, సంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. శామీర్‌పేటలోని నల్సార్‌కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ విచ్చేస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్దం చేశారు. నల్సార్‌లో జరిగే స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ, సిఎం రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నర్సింహ్మ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,నల్సార్ చాన్సలర్ జస్టిస్ అలోక్ అరాదే, పలువురు ప్రముఖులు కూడ పాల్గొంటున్నట్లు నల్సార్ వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో 57మంది విజేత విద్యార్థులకు బంగారు పతకాలు, 592మంది న్యాయ విద్యార్థులకు, పలువురికి డిగ్రీ పట్టాలను ప్రధానం చేయనున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగ శామీర్‌పేట రాజీవ్‌రహదారిన, నల్సార్ రోడ్డులో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్ సెక్యూరిటింగ్ వింగ్ ఎస్‌పి రామకృష్ణ, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డిల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

## మొక్కుబడిగా స్వచ్ఛతా హి సేవ..

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఘ ట్‌కేసర్ మున్సిపాలిటీలో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతాహిసేవ కార్యక్రమం మొక్కుబడిగా సాగుతున్నది. శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ఘట్‌కేసర్ బైపాస్ రహదారి ఆర్టీసీ జిల్లా బస్సుల బస్టాండ్ ప్రాంగణంలో 'మాస్ క్లీనింగ్ డ్రైవ్' నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని, కమీషనర్ సాబేర్‌ఆలీ, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధలు చీపుర్లు చేతబూని చెత్తను శుభ్రం చేసు_న్నట్లు పోటోలకు పోజులిచ్చారు. రహదారిపై ఏలాంటి చెత్త లేకున్నా శుభ్రం చేస్తున్నట్లు ప్రవర్తించారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న స్వచ్ఛతా హిసేవలో చెత్త లేని చోట సిసి రోడ్డు, బీటి రోడ్డుపై చీపుర్లతో శుభ్రం చేస్తున్న పోటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్ర తినిధులు తూతుమంత్రంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.



బైపాస్ రహదారి బస్‌స్టాఫ్ వద్ద చెత్త లేకున్నా చీపుర్లతో పనిచేస్తున్నట్లు ఫొటోలో ఫోజులిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



## మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు27, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధంగా మహిళలకు ఉన్న హక్కులు, చట్టాల సాధనకు మహిళలు ఐక్యం కావాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎన్.సృజన పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో శుక్రవారం జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల 3వ మహాసభలో ఆమె పాల్గొని జెండాను ఎగురవేశారు. మండల అధ్యక్షురాలు జి.నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సృజన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసకు దాడులకు వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్.సబిత మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేయాలని పోరాటం చేస్తామని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించారని ఇలాంటి ఘటనలు పౌరసమాజం సహించకూడదన్నారు.

**ఐద్వా మండల కమిటీ ఎన్నిక**

ఘట్‌కేసర్‌మండల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అధ్యక్షురాలిగా జి.నాగమణి, కార్యదర్శిగా సిహెచ్.అరుణ, కోశాధికారిగా అనసూర్య, ఉపాధ్యక్షురాలిగా సునీత, సహాయ కార్యదర్శిగా కె.అలివేల, సభ్యులుగా జీవాని, సరళ, రాజ్యలక్ష్మి, స్వరాజ్యం, రేణుక, గౌరీ 11 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

## పెట్లబుర్జు ప్రాంతంలో నిరసన ర్యాలీ



పెట్లబుర్జు ప్రాంతంలో నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

**చార్మినార్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** పాతబస్తీ పెట్లాబుర్జు మూసీ పరివాహక ప్రాంతాలలో హైడ్రా చేసిన రివర్ బెడ్ మార్కులకు నిరసనగా శుక్రవారం స్థానికులు నల్ల జెండాలతో ఆందోళన వ్యక్తం చేశారు. పెట్లాబుర్జు బస్తీ వాసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అరవై ఏళ్లకు పైగా ఈ ప్రదేశంలో చర్చ్, మసీదు, దేవాలయం, గురుద్వారాలు హైడ్రా మార్క్ చేసిన ప్రదేశాలలో ఉన్నాయి. ఇళ్లను కూల్చవద్దంటూ డాక్యుమెంట్లను ప్రదరిస్తూ చర్చిని, మసీదును, దేవాలయాన్ని గురుద్వారాను ఉన్నపలంగానే ఉంచాలంటూ నిరసన వ్యక్తం చేస్తూ స్థానికులు ర్యాలీ నిర్వహించారు.

## నేషనల్ మెమోరీ ఛాంపియన్‌షిప్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** హైదర్‌నగర్‌లోని జెడ్‌పిహెచ్‌ఎస్‌కి పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు అక్టోబర్ 20నుంచి జరిగే ఇండియన్ నేషనల్ మెమోరీఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈమేరకు శుక్రవారం జూబ్లీహిల్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇండియన్ మెమరీ స్పోర్ట్స్ కౌన్సిల్ నుంచి ఛాంపియన్‌ల ఛీఫ్ ఇంచార్జ్‌గా ఉన్న డి.పి.శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ తానే స్వయంగా హైదర్‌నగర్‌లోని జిల్లాపరిషత్ హైస్కూల్‌కు వెళ్ళి జ్ఞాపకశక్తి పై సెమినార్ నిర్వహించి, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సెషన్ నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక ప్రక్రియలో విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబర్చారని ,ఈవిద్యార్థులు సరైన ప్రోత్సాహంతో జాతీయ, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో పోటీపడగలరని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్ కె.సాయి కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం తమకు చాలా గర్వంగా ఉందన్నారు.

### సర్టిఫికెట్లు అందక పాతబస్తీ విద్యార్థులకు ఇబ్బందులు

**చార్మినార్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** పాతబస్తీలోని ఇరవై రెండు మంది విద్యార్డులు గత ఏడాది 2023వ విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైనప్పటికి ఇంత వరకు పదివ తరగతి సర్టిఫికెట్లు అందక పోవటంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. పదో తరగతి పాసైన విద్యార్డులు సర్టిఫికెట్లు కోసం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామిషన్ కార్యాలయాలకు వెళ్లి మొరపెట్టుకున్నప్పటికి ఫలితం లేకపోయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన ఇరవై రెండు విద్యార్థులు కిషన్‌బాగ్‌లోని ఇండియన్ స్టార్స్ హైస్కూల్‌లో 2022-23 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివారు. వీరంతా గత సంవత్సరం జరిగిన పదివ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. కాగా పదివ తరగతిలో పాసైన ఇరవై రెండు మంది విద్యార్డులకు ఇంత వరకు సర్టిఫికెట్లు రాలేదు. పదివ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్డులు నగరంలోని పలు కళాశాలలో ఇంటర్మీ యట్ ద్వితీయ సంవత్సరం చదువుచున్నారు. విద్యార్డులను కళాశాల యాజమాన్యాలు పదివ తరగతి సర్టిఫికెట్లు తీసుకు రావాలని ఒత్తిడి చేస్తున్నాయి. ఇప్పటికైనా విద్యాశా ఖాధికారులు వెంటనే స్పందించి పదివ తరగతి సర్టిఫికెట్లు ఇవ్వాలని విద్యార్డులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### బ్యాక్‌లాక్‌పోస్టులను అడ్డదారుల్లో భర్తీ చేసే యత్నం

**-నిరుద్యోగ రక్షణ జేఏసీ చైర్మన్ డా.మహిపాల్‌యాదవ్**



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మహిపాల్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో వారం రోజుల్లో బ్యాక్‌లాగ్‌పోస్టులు మళ్ళీ అడ్డదారుల్లో భర్తీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ చైర్మన్ డా.మహిపాల్‌యాదవ్ ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అడ్డదారుల్లో బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేఇస అనేక తప్పిదాలు చేశారని ఆబాటలోనే ఈప్రభుత్వంలో ఉన్న కొంత మంది అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వహయాంలో నిర్మల్ మున్సిపల్‌లో ఏకంగా 44పోస్టులను కొన్నింటిని బంధుప్రీతితో, మరికొన్నింటిని వేలం వేసి అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో కెసిఆర్ సామాజిక వర్గానికి చెందిన సరితారావుకు జెన్‌కోలో ఏఈ పరీక్ష రాయకుండానే పోస్టు ఇచ్చిన సంగతిని గుర్తుచేశారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించి అడ్డదారుల్లో బ్యాక్‌లాగ్ జాబ్‌లు కొనాలి అనుకునే వారికి, ఇచ్చేవారికి గట్టిగా హెచ్చరికలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థి నాయకులు విష్ణుకిశోర్, శ్రావ్య, ఏ.నరేష్, డిఎస్సీ అభ్యర్థులు బండారి సురేష్, సురేష్ బాబు, సామాజిక వేత్త అశోక్, వ్యాపారవేత్త రాజేష్, చీమల జగదీష్‌యాదవ్, ఓయూ నిరుద్యోగులు పాల్గొన్నారు.

## వివిధ కమిటీల్లో స్థానాలు సంపాధించిన ఎంపిలకు అభినందనలు

**-రాష్ట్ర బిజెపి నాయకుడు బొక్కా బాల్ రెడ్డి**

**అత్తాపూర్ సెప్టెంబరు27, ప్రభాతవార్త :** పార్లమెంట్‌లో వివిధ ముఖ్యమైన కమిటీల్లో సభ్యులుగా స్థానం సంపాదించిన రాష్ట్ర బిజెపి ఎంపిలకు బొక్కా బాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం బొక్కా బాల్ రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ..... చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అరవిందలు ఇండస్ట్రీస్ కమిటీ సభ్యులుగా ,మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌లు విదేశీ వ్యవహారల సభ్యులుగా ,మెదక్ ఎంపి రఘునందన్ న్యాయ శాఖ సభ్యులుగా, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ రసాయన శాఖ సభ్యులుగా నియమితులవ్వడం చాలా సంతోషంగా ఉందని వారందరికీ ఎంతో అనుభవం ఉందని ఈ అనుభవంతో తెలంగాణకి సంబంధించిన అనేక విషయాలలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

### ప్రజలకు ఇబ్బందులకు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే



**అత్తాపూర్ సెప్టెంబరు27, ప్రభాతవార్త :** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా బ్రహ్మణ కుంట నీరు స్వేచ్ఛగా ప్రవహించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ పరిధిలోని గగన్ పహడ్ ప్రాంతాల్లోని బ్రాహ్మణ కుంట సరస్సు ను ఇరిగేషన్ శాఖ, జిహెచ్‌ఎంసి అధికారులులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు అదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....బ్రహ్మణ కుంట సరస్సు నీరు ప్రవాహంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామకంఠం ప్రకారం బాటసారులకు ఎటువంటి అసౌకర్యం లేకుంగా నీరు స్వేచ్ఛగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బిజెపి నాయకత్వానికి బాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు



కొండా లక్ష్మణ్ బాపూజీ పూలమాల సమర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివేకానంద



లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కమీషనర్, వైస్‌చైర్మన్



కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పిస్తున్న గజ్జెల నాగేష్



బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ



కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పిస్తున్న బీసీ ఐక్య సంఘాల నాయకులు



రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో కొండా బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిసి రవి కుమార్,వివిధ సెక్షన్ల అధికారులు

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

## ఆరు గ్యారంటీల అమలే ప్రభుత్వ లక్ష్యం : పట్నం సునీత మహేందర్‌రెడ్డి



మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు పదవి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న పట్నం సునీత మహేందర్‌రెడ్డి, బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, పదవులు లభించినవారు ఒదిగి ఉంటూ, ఆదర్శంగా పనిచేయాలని, ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జీ పట్నం సునీత మహేందర్‌రెడ్డి, కూకట్‌పల్లి ఇంచార్జీ బండి రమేష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలు పదవులు లభించిన వారికి పట్నం సునీత మహేందర్‌రెడ్డి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏ పార్టీకైనా కార్యకర్తలే ప్రధానమని పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పదవులు రానివారు సైతం నిరాశకు గురి కావద్దని త్వరలోనే అర్హులైన నేతలకు పదవులు ఇప్పించడానికి తాను కృషి చేస్తానని హామి ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని ఆ విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్లు క్రింది స్థాయి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే మిగిలిన హామీలు సైతం ప్రభుత్వం పూర్తి చేయగలదని తెలిపారు. ప్రతి ఒక్కరు పార్టీ పటిష్టత కోసం కృషి చేసి ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు గుర్తింపు : శంబుల ఉషాశ్రీ

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆపార్టీ ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంబుల ఉషాశ్రీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కార్వాన్‌లో నిర్వహించిన సమావేశంలో కార్వాన్ నియోజవర్గ ఇన్‌చార్జ్ ఉస్మాన్ బిన్ అల్ హాజ్రీతో కలిసి ఆమె మహిళలకు సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా శంబుల ఉషాశ్రీ, ఉస్మాన్‌బిన్‌లు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీతోనే బడుగుల అభివృద్ధి సాధ్యమతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. మహిళలు రాజ్యాంగ పరమైన పదవులలో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరారు. ఈనెల 30వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉందని, మహిళలు పెద్ద సంఖ్యలో సభ్యత్వాలను తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక మహిళలు శంబుల ఉషాశ్రీ, ఉస్మాన్ బిన్‌లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఆపార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల క్రిష్ణ, గుడిమల్కాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణుగౌడ్, కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### 'ప్రతిబింబించిన తెలుగు ప్రతిభ

**చిక్కడపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** హర్యానా రాష్ట్రానికి చెందిన ఎంబిఆర్ విశ్వవిద్యాలయం 2024 సంవత్సరానికిగాను ప్రతిభగల విశిష్ట వ్యక్తులకు ప్రతిష్టాత్మకంగా అందించే గౌరవడాక్టరేట్ అవార్డులను ప్రదానం చేసింది. బాగ్‌లింగంపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ కళ్యాణ ఆనందపీఠం అధినేత, శ్రీవిద్యోపాసకులు, జ్యోతిష్యులు, ఆధ్యాత్మికవేత్త, సాహితీవేత్త, నాటకరంగ కళాకారులుగా ప్రసిద్దులు డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ అందుకున్నారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ చేతులమీదుగా ఈ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రానికి చెందిన పలువురిని ఎంపిక చేసిన విశ్వవిద్యాలయం అందులో డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మను ఎంపిక చేసి ఈ గౌరవడాక్టరేట్‌ను ప్రదానం చేసింది. తెలుగువారి ప్రతిభ దేశ రాజధానిలో ప్రతిబింభించిందని వర్సిటీ సినేట్ సభ్యులు అభినందించారు.

### పంజగుట్టలో ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం

**పంజగుట్ట, సెప్టెంబర్ 27మ(ప్రభాతవార్త):** నిమ్స్ ఆసుపత్రి నుండి పంజగుట్ట చౌరస్తా వరకు విపరీతంగా ఆక్రమణలు జరగడంతో పశ్చిమ మండలం ట్రాఫిక్ ఏసీపీ రరిప్రసాద్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో నియంత్రణా చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు ఆయా ప్రాంతాలలోని వ్యాపార సముదాయాల ముందు జరిగిన ఆక్రమణలను గుర్తించారు. చిరువ్యాపారులకు కౌన్సిలింగ్ ఇవ్వడమే కాకుండా మెడికల్ షాపుల వారికి నోటీసులు అందజేశారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఏసీపీ కట్టా హరిప్రసాద్ వారికి సామరస్యంగా వివరించారు. అందరూ సహకరించాలని కోరడమే కాకుండా ఇకనుండి నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వారికి హెచ్చరికలు జారీ చేశారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ఎస్ఐ ఆంజనేయులు, పంజగుట్ట ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

### నూతన అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అత్తాపూర్ సెప్టెంబరు27, ప్రభాతవార్త :** ఏదైన విపత్తులు జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది ఎంతో కృషి చేస్తారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్ర నగర్ అగ్నిమాపక కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ నూతన అగ్నిమాపక రెండు వాహనాలన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అగ్నిప్రమాదలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ప్రమాదాలను అదుపులోకి తీసుకురావడంలో అగ్నిమాపక సిబ్బంది ఎంతో శ్రమిస్తారని విపత్తు సమయంలో వారు చేసే సేవాలు మరవలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సేవల శాఖ పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన కారు..

**పంజగుట్ట, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** జూబ్లీహిల్స్‌లోని పబ్‌లో ఫుల్‌గా మద్యం సేవించిన ఓ యువకుడు అతివేగం తో కారు నడుపుతూ కారు అదుపు తప్పి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొనడంతో అక్కడ భయానక వాతావరణం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా గుంజపండు గ్రామానికి చెందిన వెంకట్ నిజాంపేటలో నివాసముంటు న్నాడు. మరి కొద్ది రోజుల్లో అమెరికా వెళ్లడానికి సన్నాహా లు చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితులు పార్టీ ఇవ్వమని అడగడంతో గత రాత్రి జూబ్లీహిల్స్‌లోని డౌన్‌టౌన్ పబ్‌కు తనతో పాటు మరో ముగ్గురు స్నేహి తులను తీసుకుని వెళ్ళాడు. అక్కడ పూటుగా మద్యం సేవిం చిన అనంతరం నలుగురు నిజాంపేటకు బయలుదేరారు. పార్టీ ఇచ్చిన రోహిత్ వెంకట్ కారునడుపుతూ అతివేగంగా పోనివ్వసాగాడు. ఈ క్రమంలో అతిగా మద్యం సేవించి ఉండడంతో జూబ్లీహిల్స్ రోడ్డునంబర్ 36లో అతివేగంగా కారు నడపడంతో అదుపుతప్పి ఎదురుగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను ఢీకొట్టటం జరిగింది. వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. కారు ముందు భాగం పూర్తిగా ధ్వం సమైంది. కారులో ఉన్న నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. అర్ధరాత్రి కావడంతో గస్తీ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ముందుగా వారికి ఫస్ట్‌ఎయిడ్ చేసిన తర్వాత డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా కారు నడుపుతున్న వెంకట్‌తో పాటు మరో ముగ్గురు కూడా అతిగా మద్యం సేవించారని తేలింది. జూబ్లీహిల్స్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### నిషేధిత హుక్కా పాట్‌లు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్..

**పంజగుట్ట, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త):** చట్ట విరుద్ధంగా ఆన్‌లైన్ సర్వీస్ నిర్వహించడం, వినియోగదారులకు అనుమానాస్పద హుక్కా రుచులతో హుక్కా పాట్‌లను సరఫరా చేస్తున్న వ్యక్తిని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని మారుతీనగర్‌లో నివశించే నాగరాజు అలియాస్ రాజా కింగ్ గత కొంత కాలం క్రితం తమిళనాడు రాష్ట్రం నుంచి జీవనోపాధికై నగరానికి వచ్చాడు. ఖైరతాబాద్ ప్రాంతంలో తల్లిదండ్రులు టిఫిన్‌సెంటర్ నడపసాగారు. నాగరాజు కొంతకాలం బంజా రాహిల్స్‌లో ఓ కేఫ్‌లో పనిచేశాడు. తల్లిదండ్రులు నడుపు తున్న టిఫిన్ సెంటర్ నష్టాలు రావడంతో అక్రమార్గాల ద్వారా డబ్బులు సంపాదించడానికి అలవాటు పడ్డాడు. బంజారాహిల్స్ కేఫ్‌లో పనిచేసే సమయంలో పరిచయమైన కస్టమర్‌లకు ఇంటికే పలురకాల ఫేవర్‌లతో హుక్కా పాట్‌లను సరఫరా చేస్తున్నాడు. నిషేధిత ఫ్లేవర్స్ ఎక్కువ గా సరఫరా చేసేవాడు. పెద్ద ఎత్తున ఆర్డర్‌లు రావడంతో పూర్తిగా ఇదే వ్యాపారం చేస్తూ పెద్దమొత్తంలో సరఫరా చేస్తూ రాజు నుండి రాజా కింగ్‌లా అవతారమెత్తాడు. ఒక్కో పాట్ ను రెండువేల వరకు అమ్ముతూ కోట్లకు పడగలెత్తాడు. టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఇతని నిషేధిత వ్యాపారం గురించి విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఖైరతాబాద్ పోలీసులు వ్యూహం ప్రకారం దాడి చేసి నాగరాజును అదుపులోకి తీసుకుని విచారించగా తాను చేస్తున్న వ్యాపార వివరాలను పోలీసులకు తెలిపాడు. పోలీ సులు పెద్దమొత్తంలో నిషేధిత వస్తువులను స్వాధీనం చేసు కుని తదుపరి విచారణ నిమిత్తం ఖైరతాబాద్ పోలీసులకు అప్పగించారు.

## అక్టోబర్ 1నుంచి 15వరకు కమ్మసంఘంలో చేనేత ఎక్స్‌పో

**-మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహణ**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అరుణ్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఈవెంట్ ఎక్స్‌పో సిల్క్, కాటన్ వస్త్రాల్లో వందశాతం నాణ్యతకు వేదికగా నిలుస్తుందని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ వీవర్స్ సర్వీస్ సెంటర్ హెడ్ ఆఫ్ ఆఫీస్ డాక్టర్ అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అక్టోబర్ 1నుంచి 15వరకు అమీర్‌పేట్ కమ్మసంఘంలో నిర్వహించనున్న స్పెషల్ ఈవెంట్ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని చేనేతరంగంలో పద్మశ్రీలతో పాటు అనేక అవార్డులు, రివార్డులు అందుకున్న నిష్ణాతులైన చేనేత కళాకారుల ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించేలా తాము ఈఎక్స్‌పో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈఎక్స్‌పోను రాష్ట్ర టెక్స్‌టైల్స్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు. దేశంలో ప్రముఖ రాష్ట్రాలకు చెందిన నాణ్యమైన చెందేరీ , కోల్‌కటా, నారాయణపేట్, పోటల, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి, కాంత, బెనారస్, గద్వాల్, గుజరాత్, టసర్, పోచంపల్లి, ఇక్కత్ లాంటి వస్త్రాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

## హైడ్రా పేరుతో పేదలను భయపెడుతున్నారు : ఎంపి ఈటల రాజేందర్



బస్తీ వాసులుతో ఈటెల

**అల్వాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** హైడ్రా పేరుతో పేదలను రేవంత్ ప్రభుత్వం భయ పెడుతోందని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. తమది పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామని చెప్పి ఉన్న వాటిని నేల కూలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్వాల్ జొన్నబండ వాసులకు రెవెన్యూ యంత్రాంగం నోటీసులు ఇచ్చిన నేపధ్యంలో ఆయన స్థానికంగా పర్యటించారు. బస్తీ వాసులకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని సర్కార్ లక్షలు కోట్లుతో మూసీ సుందరీకరణ అంటూ పేదలు ఇళ్ళు కూల్చ డానికి సిద్ధం అవుతోందని ఎద్దేవా చేశారు. అధికార యంత్రాంగం చేసిన తప్పిదాలను ప్రజలపై రుద్దడం ఎంత వరకు న్యాయమని తెలిపారు. న్యాయ స్థానాలు ఆదేశాలను దిక్కరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలన గాడి తప్పిందని రాష్ట్ర ప్రజలు ఉసురు రేవంత్‌కు తగులుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలులో ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత ప్రారంభమైందని తెలిపారు. హైడ్రా పేరిట రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న డ్రామా ఇప్పటికైనా కట్టి పెట్టాలని లేకపోతే ప్రజా క్షేత్రంలో తీవ్రంగా నష్ట పోతారని హెచ్చరించారు.

## మహిళల అభివృద్ధే తమ లక్ష్యం : ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**అత్తాపూర్ సెప్టెంబరు27, ప్రభాతవార్త :** మహిళల అభివృద్ధే తమ లక్ష్యమని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అత్తాపూర్‌లోని ఎస్‌విఎం గ్రాండ్‌లో కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ సేవ కార్యక్రమాల సమావేశాన్ని కొండా సంగీత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్లోబల్ లీడర్, ఇన్వెస్టర్, లీడర్ షీప్ స్కిల్స్ ట్రైనర్ ఫర్హానా ,ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, సంగీత గౌరి శంకర్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ...మహిళాల సాధికారత కోసం కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో స్కిల్స్ డెవల్మమెంట్ కార్యక్రమాలను నిర్వహించి మహిళలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని మహిళలకు ఎల్లప్పుడు కొండా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. మహిళల కోసం బిజెపి ప్రభుత్వం కూడా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని పార్లమెంట్‌లో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌లు కూడా కల్పించిందని అన్నారు. ఫర్హానా మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారు సొంత కళ్ల మీద నిలబడి మగ వారితో సమానంగా ఎదగాలని సూచించారు. మహిళలు అందరికీ స్పూర్తిగా నిలవాలని తెలిపారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలకు కొండా ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరవలేనివని మహిళలు లేనిదే లోకం లేదని వారు ఒక శక్తి అన్ని కొనియాడారు. కొండా సంగీత మాట్లాడుతూ...రాజేంద్రనగర్‌లో కూడా త్వరల్లో కొండా ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ కార్యక్రమాలు ఇస్తామని వారిన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లారెడ్డి, విజయ కుమార్, మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికార పోరాటం

**-బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య**



బాపూజీ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జసత్యం తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికార పోరాటం చేస్తామని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం ట్యాంక్‌బండ్‌పై గల జలదృశ్యంలో ఉత్సక కమిటీ చైర్మన్ గుజ్జసత్యం ఆధ్వర్యంలో బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ సబ్బండ వర్గాలు సౌఖ్యంగా జీవించడానికి తన గృహమైన జలదృశ్యాన్ని ఉద్యమానికి అంకితమివ్వడం బాపూజీ దార్శనికతను, ధైర్యాన్ని ప్రతిభింబిస్తుందని కానీ నేడు తెలంగాణ ఆవిర్బావం తర్వాత సామాజిక పరిస్థితులు అందుకు భిన్నంగా కొనసాగుతున్నాయని అన్నారు. మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో బడుగు బలహీన వర్గాలు తీవ్రంగా అణచివేయబడుతున్నాయని పేర్కొన్నారు. ఈసందర్బంగా బాపూజీ తన కుటుంబానికి ఉన్న అనుభంధాన్ని గుర్తుచేసుకున్నారు. వేడుకల చైర్మన్ గుజ్జసత్యం మాట్లాడుతూ విద్యావైద్య సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాలు ప్రజలందరికీ సమాన నిష్పత్తిలో లభించినప్పుడే సంపూర్ణ తెలంగాణ సాకారమవుతుందన్నారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసి కమిషన్ మెంబమర్ రాపోలు జైప్రకాశ్, పిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్, జాతీయ బిసి సంక్షేమసంఘం నాయకులు చౌటుపల్లి సురేష్, గుండేటి శంకర్, రామకృష్ణ, ఉదయ్‌నేత, మట్ట జయంతి, వంశీకృష్ణ, రాజేందర్, రామలింగం, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

### గురుకులాల టైం టేబుల్‌ను మార్చాలి : గురుకుల విద్యా జెఏసి

**సైదాబాద్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** అయిదు సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గురుకుల విద్యాలయాల్లో టైం టేబుల్ మార్పుతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం పెన్‌డౌన్, చాక్‌డౌన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు గురుకుల విద్యా జెఏసి స్టీరింగ్ కమిటీ సభ్యులు సిహెచ్.బాలరాజు, కె.యాదయ్య, పి.రుషికేష్ కుమార్, వి.ప్రభుదాస్, కె.వి.చలపతి, డి.బాలస్వామి, విఆర్.గోవర్ధన్‌రెడ్డి, ఎస్.ఝాన్సీ రాణి, టి.సాంబలక్ష్మి, ఆవుల సైదులు, జానిమియా, శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల జెఏసి తలపెట్టిన మహాధర్నాతో తమకు సంబంధం లేదని బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు.



అల్లాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న హైల్త్ సూపర్‌వైజర్ జంగయ్య

## పరిసరాలను పరశుభ్రంగా ఉంచుకోవాలి

**ధారూర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాగసముందర్ హెల్త్ సూపర్‌వైజర్ జంగయ్య పేర్కొన్నారు. గత వారం రోజులుగా కురిస్తున్న వర్షానికి అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని శుక్రవారం మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలకు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం పూడి అందినంగా పాటించాలని అన్నారు. నీరు ఎక్కడ నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సునీత ఏఎన్ఎం రాధారాణి ఆశవర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరణ

**ధారూర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** ధారూర్ మండల ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారిగా శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు ఎంఈవో కార్యాలయంలో స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న బాబు సింగ్ బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో ధారూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులక ఇన్‌చార్జిగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయనను పలువరు ఉపాధ్యాయలు సన్మానించారు.

## తలకొండపల్లి నూతన ఎఈవోగా బాధ్యలుస్వీకరణ



**తలకొండపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** ఖానాపూర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా తలకొండపల్లి ఎంఈవోగా వ్యవహరిస్తూ మండలంలో అన్ని పాఠశాలల పరిస్థితులు తెలిసిన కె చాంప్ల నాయక్ ఎంఈవోగా రావడంపట్ల మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. నూతన ఎఈవోకు స్థానిక జిహెచ్ఎంసి ఝూన్సీలక్ష్మి సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామనాథం ప్రైమరీ స్కూల్ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పండుగ అంజయ్య ఉపాద్యాయులు విష్ణుమూర్తి పాండు ఎంఈవో ఆఫీసర్‌సిబ్బంది మల్లేష్ సిఆర్‌పిలు శేఖర్ సిబ్బంది విజయ్ ప్రవీణ్‌లుస్వాగతం పలికి సన్మానం చేశారు.

## ఆమన్‌గల్ మార్కెట్ కమిటీలో వెల్జాల్‌కు స్థానం కల్పించాలి

**తలకొండపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియో జకవర్గం ఆమనగల్ మార్కెట్ కమిటీలో తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి సుముచిత స్థానం కల్పించి ప్రాధాన్యతను ఇవ్వాలని స్థానిక ఎమె మ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. వినతిపత్రం అందజేసిన వారిలో వెల్జాల్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మూర్తి జూలపల్లి మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుడుముల శ్రీకాంత్‌రెడ్డి వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం



**కేశంపేట, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** వార రోజుల వ్యవధిలో తల్లి దండ్రులను కోల్పోయిన కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడవీరేశం అన్నారు. మండల పరిధిలోని బోదునంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాౄర బాలకృష్ణ తండ్రి జంగయ్య శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందాడు. అతనితల్లి త ౄర పోశమ్మ గత ఐదురోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. భార్య మృతి చెందిన ఐదు రోజుల లోపలనే భర్త మృతి చెందడం పట్ల మండల కా ంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ తరపున బాధిత కుటుంబానికి 25000 వేలరూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీదర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి గిరియాదవ్ తైద పర్వతాలు రాజేందర్‌రెడ్డి లాలమెని చంద్రయ్య కొడురు రాములు వెంకట్‌రెడ్డి యాదగిరి ఆంజనేయులు నాగేశ్వర్ పాండు నర్సింహ్మ హరి వెంకటయ్య పాల్గొన్నారు.

### పంట రక్షణకోసం గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రారంభం

భారతదేశంలోని అతిపెద్ద వైవిధ్యభరితమైన ఆహార మరియు వ్యవ సాయ-వ్యాపార సంస్థలలో ఒకటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ పంట రక్షణకు వాస్తవ-సమయంలో ఫోన్‌కాల్ ద్వారా నిపుణుల సలహాలను అదించడానికి బహుభాషా వ్యవసాయ సలహా హెల్ప్‌లైన్ హలో గోద్రెజ్‌ను ప్రారంభించింది.

## ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు



**కేశంపేట, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రతిపాదికన నిర్వహించాలని బిజెపి కేశంపేట మండల అధ్యక్షుడు రోళ్ల రఘురాంగౌడ్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండల భైర్‌ఖాన్‌పల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామంలో ఇంటింటికి వెళ్లి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల బిజెపి కో కన్వీనర్ కరెడ్ల నరేందర్‌రెడ్డి బూత్ అధ్యక్షుడు గోగీకర్ నర్సింగ్ కొట్టం అశోక్ రెడ్డి యువమోర్చా నాయకులు కొట్టం విజయ్‌రెడ్డి శ్యామల శంకర్ రెడ్డి బంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### మెల్బోర్న్ యూనివర్సిటీ గ్లోబల్ సెంటర్ ప్రారంభం

మెల్బోర్న్ యూనివర్సిటీ తమ మొదటి మెల్బోర్న్ గ్లోబల్ సెంటర్ను ఢిల్లీలో ప్రారభించింది. ఇది దాని ప్రపంచ ఉనికిని గణనీయంగా విస్తరిస్తుంది. లోకల్ విద్యార్థులు పాత విద్యార్థులు ప్రభుత్వ అధికారులు విద్యాపార్టనర్లతో భారతదేశాన్ని సందర్శించే ప్రధాన ప్రతినిధి బృందంతో భాగస్వామ్యం నిమగ్నతను పెంపొందించడానికి ఈ మైలురాయి కీలక భాగం.



## సంబంధంలేని కేసులో జగపతిరావు పేరు తొలగించాలి

### డిసిపి రాజేష్‌ను కలిసి విన్నవించిన ముచ్చింతల గ్రామస్తులు

**శంషాబాద్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** ప్రముఖ పారిశ్రామిక వేత్త ముచ్చింతల గ్రామం అభివృద్ధి పథంలో నడవడానికి అండగా నిలిచిన జూపల్లి జగపతిరావుకు సంబంధం లేని కేసులో ఆయన పేరును ఇరికించడం సమంజసం కాదని వెంటనే విచారణ జరిపి ఆయన పేరును కేసులో నుంచి తొలగించాలని ముచ్చింతల గ్రామస్తులు శంషాబాద్ డిసిపి రాజేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ముచ్చింతల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న పాత కక్షల కారణంగా జరిగిన గొడవతో ఎలాంటి సంబంధంలేని జూపల్లి జగపతిరావు పేరు వివాదంలోకి లాగి అతనిపై కేసు నమోదు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని అన్నారు. జూపల్లి సోదరులు తమ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారి సొంత డబ్బులు వెచ్చింది గ్రామాభివృద్ధికి అనే కార్యక్రమాలు చేపట్టారని ఆ గ్రామ మాజీ సర్పంచులు వడ్డే సుజాత బీర్ల పెంటయ్య మాజీ ఎంపిటిసిలు వడ్డే చంద్రయ్య వడితే కిషన్ నాయక్ దిద్యాల యాదగిరి గ్రామానికిచెందిన జెడి రమేష్ గ్రామ ప్రముఖులు తెలిపారు. పోలీసులు నిశితంగా విచారణ జరిపి గొడవకు కారణమైన వారిపైకేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కేసులో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను కేసులో నుంచి తొలగించాలని డిసిపి రాజేష్‌ను కోరారు. ఈ సంఘటనపై విచారణ జరిపి తగిన న్యాయం జరిగేలా చూస్తామని డిసి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## డిసిసిబి డైరెక్టర్‌గా మంచర్ల మోహన్‌రావు నియామకం



**శంషాబాద్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** చిన్న గోల్కొండ సహకార సంఘం డైరెక్టర్ శంషాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావును డిసిసిబి డైరెక్టర్‌గా నియమిస్తూ హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామక పత్రాన్ని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితారెడ్డి శుక్రవారం అందజేశారు.లీ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుంచి వచ్చే సంక్షేమ పథకాలను రైతులందరికీ అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మల్కారం సింగిల్ విండో చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ బూర్కుట సతీష్ శంషాబాద్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చలివేంద్రి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**తలకొండపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కడారి పెద్ద యాదమ్మ కుటుంబ సభ్యులను తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి భర్త కడారి పెద్ద జంగయ్య కు డోకూరి ప్రభాకర్‌రెడ్డి 3000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడారి పర్వతాలు కాగుల వెంకటయ్య కడారి శ్రీశైలం దూదిమెట్ల శ్రీశైలం దూదిమెట్ల కృష్ణ కాగుల నరేష్ సురేష్ పాల్గొన్నారు.

### సుప్రీత్‌రెడ్డి ఆత్మకు శాంతిచేకూరాలని...



తలకొండపల్లి మండలం వీర్నపల్లి గ్రామానికి చెందిన బెక్కరి గోవర్ధన్‌రెడ్డి కుమారుడు సుప్రీత్‌రెడ్డి నిన్న సాయంత్రం బావిసంపులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ సుప్రీత్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లుర్పించి ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నాగమణి లింగంగౌడ్ బోస్ వెంకటయ్య రఘుపతి రెడ్డి మంల కృష్ణయ్య పాల్గొన్నారు.

## ధరణి సమస్యలు పెండింగ్‌లో పెట్టొద్దు : కలెక్టర్

**జహీరాబాద్, సెప్టెంబు 27, ప్రభాతవార్త:** ధరణి సమస్యలను ఎట్టి పరిస్థితిలోనే పెండింగ్‌లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని రెవిన్యూ కార్యాలయం, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల జూనియర్ జూనియర్ కళాశాలలు కలెక్టర్ ఆస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పరిధిలోని సమస్యలను తహసీల్దార్‌లు వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా తహసీల్దార్‌లకు సూచించారు. ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలకు పంపే రెవిన్యూ కార్యలయం నుంచి పంపే ఫైల్స్‌కు అన్ని దృవపత్రాలను జత చేసి పంపాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణిలో వచ్చే ధరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను తనిఖీ చేసి వసతి గృహంలోని విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన విద్య, ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిచంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఆర్‌డిఓ రాజు, ఆయా శాఖల అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆకట్టుకుంటున్న నాపా డోరి

భారతదేశంలో ప్రఖ్యాత లెదర్ బ్రాండ్ అనగానే ప్రతి ఒక్కరికీ గుర్తుకు వచ్చేది నాపాడోరి. అద్భుతమైన నాణ్యత ఆకట్టుకునే డిజైన్‌తో రూపొందించే నాపాడోరి దేశంలో లైఫ్‌స్టైల్ గా బ్రాండ్‌గా పేరు తెచ్చుకుంది. అలాంటి నాపాడోరి ఇప్పుడు హైదరాబాద్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది.

# రీజినల్ రింగ్‌రోడ్డు దారెటు ?

## స్పష్టతనివ్వని అధికారులు : ఆందోళనలో రైతులు

**పూడూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీజినల్ రింగ్‌రోడ్డు దారెటు వెళుతుందో? తెలియక దక్షిణ ప్రాంతానికి చెందిన రైతులు ఆందోళనలకు గురవుతున్నారు.భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ చుట్టూ నిర్మించతలపెట్టిన రీజినల్ రింగ్‌రోడ్డు (ట్రిపుల్ ఆర్) ఉత్తరభాగం ముగించుకొని దక్షిణభాగంలో నిర్మించేందుకు భూసేకరణలో ప్రభుత్వం నిమగ్నమైనట్లు ప్రచారం జోరుగా సాగుతోంది.అయితే ఈ మధ్యకాలంలో రీజినల్ రింగ్‌రోడ్డు (ట్రిపుల్ ఆర్) దక్షిణ ప్రాంత పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులకు సూచించడంతో గుట్టు చప్పుడు కాకుండా చౌటుప్పల్‌నుండి మాడ్గుల, ఆమన్‌గల్,తలకొండపల్లి, షాద్‌నగర్, కొందుర్గు,పూడూరు,చేవెళ్ల,నవాబ్‌పేట్ తదితర మండలాల మీదుగా సంగారెడ్డి వరకు రూట్‌మ్యాప్ హద్దులను గుర్తించి మార్కింగ్‌లు ఇచ్చారు.అయితే మధ్యలోఈ రోడ్డు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బొబ్బిలిగాం శివారు భూములను పూర్తి చేసుకొని వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండలంలోని కడ్మూరు గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 75లోకి ప్రవేశించగా అక్కడ ఒగుర్త,మిట్టకంకల్ గ్రామానికి వెళ్లే బిటిరోడ్డుపై రీజినల్ రింగ్‌రోడ్డు (ట్రిపుల్ ఆర్) రూటు మ్యాప్‌కు సంబంధించిన మరోగుర్తును వేశారు. అక్కడినుండి రేగడి మామిడిపల్లి, బార్లావుపల్లి గ్రామాల మధ్యనుండి చెన్‌గోముల్,అంగడి చిట్టంపల్లి గ్రామాల శివారు మీదుగా చేవెళ్ల మండలానికి చెందిన అంతారం గ్రామం వైపు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే పూడూరు మండలంలో మాత్రం చిన్న,సన్నకారు రైతులే అధికం. రోడ్డుకు సంబంధించిన గుర్తుల సూచిక సమీపంలో ఎలాంటి అసైన్డ్‌మెంట్ భూములుకూడా లేవు.ఈ రోడ్డులో అధికంగా భూములను కోల్పోయేదికూడా పేదరైతులే.దీంతో ఈ ప్రాంతానికి చెందిన రైతులు తమ జీవనాధారం అయిన వ్యవసాయ భూములు కోల్పోతే కుటుంబాల మనుగడ కష్టమని తీవ్ర ఆందోళనలకు గురవుతున్నట్లు పలువురు వివరించారు. ఇదిలా ఉండగా దక్షిణ భాగంలో నిర్మించతలపెట్టిన రోడ్డు విస్తీర్ణం మరింత పెంచితే వికారాబాద్ జిల్లాకు సౌకర్యంగా ఉంటుందన్న ఉద్దేశంతో ఈ ప్రాంత నాయకుల కోరికమేరక రాష్ట్ర ముఖ్యమంత్రి మరో నివేదికను కేంద్రానికి పంపినట్లు సమాచారం.ఇట్టి నివేదికకు కేంద్రం ఆమోదం తెలిపిందో?లేదో?కాని ఇట్టి రీజినల్ రింగ్‌రోడ్డు (ట్రిపుల్ ఆర్)రూటుమ్యాప్ మాత్రం కాస్తమారి మండలం పరిధిలోని కంకల్,మేడిపల్లికలాన్,పెద్ద ఉమ్మెంతాల్,చెన్‌గోముల్,చీలాపూర్,బాకాపూర్,తదితర గ్రామాల మీదుగా వెళుతుందని ప్రచారం జోరుగా సాగుతోంది.దీంతో ఈ ప్రాంత రైతుల్లోను ఆందోళన మొదలైనట్లు తెలిసింది.రీజినల్ రింగ్ రోడ్డు (త్రిపుల్ ఆర్) రూట్‌మ్యాప్‌పై అధికార యంత్రాంగం స్పష్టతనివ్వక పోవడంతో పాతరూట్ ప్రకారమే వెళుతుందని కొందరు,లేదు కొత్త ప్రతిపాదన ప్రకారమే వెళుతుందని మరికొందరు గ్రామాల్లో ఎవరికివారు చర్చించుకుంటున్నారు.

**రీజినల్ రింగ్‌రోడ్డు (త్రిపుల్ ఆర్) వెడల్పుఎంత?**

రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ చుట్టూ నిర్మించతలపెట్టిన రీజినల్ రింగ్‌రోడ్డు (త్రిపుల్ ఆర్) వెడల్పుఎంత? ఎన్నిలైన్లతో నిర్మిస్తారు?ప్రభుత్వ అధికారులు గుర్తించిన హద్దులనుండి ఎన్ని మీటర్ల వెడల్పుతో భూమిని సేకరిస్తారు?అని ఈ ప్రాంత రైతులు సందేహాలు వెలిబుచ్చుతుండగా,అ ధికారులు గుర్తించిన సూచికల నుండి ఇరువైపులా ఎటూ 85మీటర్ల భూమిని సేకరించి మొత్తం 170మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతారని పుకార్లు జోరందుకున్నాయి.దీంతో ఉన్నకాస్త వ్యవసాయభూమి రీజినల్ రింగ్‌రోడ్డులో పోతే బాదితరైతుల జీవితాలు ప్రశ్నార్థకంగానే మిగులుతాయని పలువురు పలువురు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ప్రభావంతో ప్రాధాన్యతా క్రమంలో భూమి ఎకరం ధర రూ.2 కోట్ల పైచిలుకు పలుకుతుందని, ఇలాంటి భూములను కోల్పోయి బ్రతుకడం కష్టమని ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా రీజినల్ రింగ్‌రోడ్డు (ట్రిపుల్ ఆర్)రూటుమ్యాప్‌కు సంబంధించిన పూర్తి స్పష్టతను అధికార యంత్రాంగం ఇచ్చేవరకు వేచిచూడాల్సిందే.



పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామ బిటిరోడ్డుపై వేసిన ట్రిబుల్‌ఆర్ రోడ్డు మార్కింగ్

## కాలుష్య పరిశ్రమలపై రాజీలేని పోరాటానికి ఎమ్మెల్యే సెల్యూట్



వీరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, సెప్టెంబరు 27 :** సుధీర్ఘకాలం పాటు కాలుష్యకారక స్పాంజ్ ఐరన్ పరిశ్రమలపై న్యాయ పోరాటం చేసి షాద్‌నగర్ నియోజకవర్గంలో వ్యవసాయ రంగానికి మేలు చేసే విధంగా అంతిమ విజయాన్ని అందుకున్న ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర వీరేందర్ రెడ్డి సాహసాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అభినందించారు. నియోజకవర్గంలో కాలుష్యకార స్పాంజ్ ఐరన్ పరిశ్రమలపై హైకోర్టులో కేసు వేసి సుధీర్ఘకాలం పాటు న్యాయ పోరాటం చేసి విజయం సాధించిన న్యాయవాది వీరేందర్ రెడ్డిని శుక్రవారం ఎమ్మెల్యే తదితర నియోజకవర్గ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. తాండ్ర వీరేందర్ రెడ్డి కుమారుడు కాంగ్రెస్ నాయకుడు శ్రవన్ రెడ్డి ఆయన సతీమణి కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల సమక్షంలో హైదరాబాద్‌లోని వీరేందర్ రెడ్డి స్వగృహంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్యకార పరిశ్రమలపై నియోజకవర్గంలో రాజీలేని పోరాటం చేసి అంతిమ విజయం అందుకున్న న్యాయవాది వీరేందర్ రెడ్డిని వేనోళ్ల పొగడక తప్పదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సాహసమే తన ఊపిరిగా కాలుష్యకార పరిశ్రమలపై పోరాడి న్యాయం గెలిచేలా చేసిన ఆయన సేవలు రైతాంగం ఎప్పటికీ మర్చిపోలేదని అన్నారు. స్పాంజ్ ఐరన్ పరిశ్రమల నిర్వాహకులు నప్రభుత్వం వద్ద డిపాజిట్ చేసిన మొత్తాన్ని రైతులకు ఇప్పించేందుకు ప్రభుత్వం తరుపున కృషి చేస్తానని శంకర్ హామీ ఇచ్చారు. రాజకీయంగా కూడా ఆయన ఎంతో సేవచేశారని, ఇప్పుడు ఆయన కుమారుడు శ్రవణ్ రెడ్డి సతీమణి విశాల కూడా జడ్పీటీసీగా ప్రజాసేవ చేశారని గుర్తు చేశారు.

**ఎమ్మెల్యే ఘన సత్కారం**

న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి న్యాయ సేవను అభినందిస్తూ ఎమ్మెల్యే శంకర్ పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ముకృష్ణ, గంద్రాతి బాల్‌రాజ్ గౌడ్, భార్గవ్ కుమార్ రెడ్డి,శేఖర్, హరినాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ సీతారాం, లింగారెడ్డిగూడ పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం వద్ద లక్ష్మణ్‌బాపూజీకి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## కొండా లక్ష్మణ్‌బాపూజీకి నివాళులు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం స్వాతంత్ర్య సమర యోధుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాళ వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, బర్ల శశికళ, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, మేనేజర్ ఎన్.వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, నాయకులు సిరాజుద్దిన్, రాందాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తబుట్టలను పంపిణీ చేసిన కౌన్సిలర్



చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్

**మేడ్చల్, సెప్టెంబరు 27. ప్రభాతవార్త ః** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్ ఆద్వర్యంలో ఇంటింటికి తడి, పొడి చెత్తకు గాను చెత్త బుట్టలను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి ఇంటిలో తడి, పొడి చెత్తను వేరు వేరుగా బుట్టల్లో వేసి మున్సిపల్ చెత్త వాహనాలకు అందజేయాలని ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లికార్జున్ ప్రజలను కోరాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టేక్మాల్ మండల పరిషత్‌ను జడ్పీ సిఇవో ఆకస్మిక తనిఖీ

**టేక్మాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ కార్యనిర్వాహణ అధికారి ఎల్లయ్య (జడ్పీ సీఈఓ) శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యాలయ రికార్డులను డిప్యూటీ సీఈఓ రంగాచార్యులు పరిశీలించారు. అనంతరం కార్యలయంలో మెక్కలు నాటారు. ఇందులో ఎంపిడిఓ విఠల్, ఎంపిఈఓ రియాజొద్దిన్ పాల్గొన్నారు.

### భారతదేశంలో పెరుగుతున్న క్యాన్సర్ భారం

క్యాన్సర్ కేసుల పెరుగుదలతో భారతదేశం ఇబ్బంది పడుతోంది. దేశవ్యాప్తంగా నాణ్యమైన కాన్సర్‌కేర్‌కు ప్రాధాన్యతను విస్తరించేందుకు త్వరిత చర్యతీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు. 2025 నాటికి క్యాన్సర్ కేసులు 12.8శాతం పెరుగుతా యని అంచనా వేయబడింది.

## పాడి ఆవుల మృతి బాధితుడికి చేయూత

### రూ.2 లక్షల విలువైన రెండు జెర్సీ ఆవులు జావాజీ లింగం యాదవ్‌కు అందజేత

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 27) :** విద్యుద్ఘాతానికి గురై ఒక లక్షా ఎనభై వేల రూపాయల విలువైన రెండు జెర్సీ ఆవులను పోగొట్టుకున్న ఓ నిరుపేద బాధితుడిని ఆదుకునేందుకు హలో షాద్‌నగర్ కేపీ తొలి అడుగు ముందుకు వేసింది. సహ పాత్రికేయ వర్గం చేతులు కలిపారు. దాతలు నగతు సాయంతో ముందుకు వచ్చారు. నేతలు మరో అడుగు ముందుకేసి ఏకంగా సమస్యనే తీర్చారు. ఫరూఖ్‌నగర్ మండలం రంగంపల్లి గ్రామంలో విద్యుద్ఘాతానికి గురై తన పాడి పశువులను పోగొట్టుకున్న జావాజీ లింగం యాదవ్, అఖిల దంపతులకు సేవలందించేందుకు మానవత్వం మరిమళించిన దృశ్యం ఇది.. ఒక్కసారి వివరాల్లోకి వెళితే.. పట్టణ బీఆర్ఎస్ పార్టీ యువతనేతగా రాజకీయంగా ముందడుగు వేస్తూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్న యువనేత చటాన్‌పల్లి గ్రామానికి చెందిన నందారం అశోక్ యాదవ్ ప్రయాణ ఖర్చులతో కలిపి లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి తమిళనాడు నుండి ప్రత్యేకంగా తెప్పించిన జెర్సీ ఆవును లింగం యాదవ్, అఖిల దంపతులకు స్వయంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఎండి. ఖాజాపాష (కేపీ), రాఘవేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ అజయ్, మిట్టు నాయక్ చేతుల మీదుగా అందజేశారు. స్థానిక వెంకటేశ్వర ఆలయ పరిధిలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు చేతల మీదుగా పురోహితుల సమక్షంలో మంత్రోచ్ఛరణల మధ్య ఆవులను అందజేశారు. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీలు విశాల శ్రవణ్ రెడ్డి, ఫరూఖ్‌నగర్ మాజీ జడ్పీటీసీ పి. వెంకట్‌రాంరెడ్డి, సంగెం గోపాల్ రెడ్డి, రంగంపల్లి గ్రామస్థులు ఐదు వేల చొప్పున బాధితుడికి ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా సయ్యద్ ఖాద్రి, సందీప్ గుప్త, మహేందర్‌లు మరో 2500 సాయంగా అందజేశారు. దాతలు అందించిన 22,500 రూపాయలు మొత్తాన్ని శుక్రవారం బాధితుడికి అందజేశారు. పిలుపునిచ్చిన వెంటనే స్పందించి ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, నందారం అశోక్ యాదవ్, ఇతర దాతలను హలో షాద్‌నగర్ (కేపీ) మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద రైతులకు సాయంగా అనేక సమయాల్లో ఇప్పటికీ 22 సార్లు తన సొంత పాడి పశువులను దానం చేసిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు మరోసారి తన దాతృత్వాన్ని చాటారు. విద్యుద్ఘాతంతో రెండు పశువులను పోగొట్టుకున్న లింగం యాదవ్‌కు ధైర్యాన్ని చెప్పి తన ఇంటి వద్ద ఉన్న ఆవును అతడికి ధారాదత్తం చేసి బతుకుమార్గం చూపించారు. పాడిని నమ్మి చాలా మంది జీవిస్తున్నారని అలాంటి వారికి అండగా ఉండి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇలా సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించి మీడియా వృత్తికి గౌరవం తీసుకువచ్చిన ఖాజాపాష (కేపీ)కు ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలుపునది ఏమనగా నేను నాలుబంధు వేణుగోపాల్ S/o N. పాండురంగం R/o సుర్మయిగుడా నివాసిని నా స్వంత ప్లాటు నెం. 137, విస్తీర్ణం: 200 చ.గజములు, Sy.No.4 & 5, Sri Lakshmi Enclave సుర్మాయిగుడాలో గల Plot No.137కు సంబంధించి (2) లింకు డాక్యుమెంట్స్ Bus Travellingలో పోయినవి. Doc No.1 1016 Dt 1995 S.R.O. Hayathnagar (2) Doc No.5847/2001 S.R.O. Pedda Amberpet (2) Documents పోయినవి. ఎవరికైన దొరికినచో వెంటనే నాకు అందజేయగలరు. అట్టి డాక్యుమెంట్స్ అందించిన వారికి తగిన పారితోషికం ఇవ్వగలను.

Plot No.137, Sy.No. 4 & 5, సుర్మయిగుడా Sri Lakshmi Enclave విస్తీర్ణం 200 చ.గజములు గల North: Plot No.138, South: Plot No.136, East: 25 Feets Road, West: Plot No.146.

**P. INDRA REDDY**
**Advocate**
H.No.1-10, Anajpur (V), Hayathnagar (M), Ranga Reddy Dist-501512,
**Ph: 08415-243138,**
**Cell: 9391043415**

## సఫాయి కార్మికుల ఆరోగ్యం సంరక్షణ కోసం వైద్య శిబిరం



చికిత్స అందిస్తున్న చైర్‌పర్సన్‌మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్

**కొత్తూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కొత్తూర్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కార్మికుల ఆరోగ్య సంరక్షణకు మున్సిపల్ అధికారులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా సఫాయి, మున్సిపల్ కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని, వారికి ఆరోగ్య సేవలు అందించడం ఎంతో ముఖ్యమన్నారు. వైద్య శిబిరం ద్వారా కార్మికులు తమ ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించుకుని ఏవైన ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి సమయానికే తగిన చికిత్స పొందాలని సూచించారు. అదనంగా ప్రజలు కూడా వివిధ వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండటం ఎంతగానో అవసరమన్నారు. ఈ తరహా వైద్య శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించడానికి మున్సిపాలిటి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాలాజి, డాక్టర్ హరికృష్ణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ రాజు, ఉదయ్, డా.ఝాన్సీ, ల్యాబ్ టెక్నిషియన్ శివశంకర్, సూపర్‌వైజర్ అనసూయ, ఏఎన్ఎంలు సుమిత్ర, సులోచన, మున్సిపల్ వార్డు ఆఫీసర్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, ఆశావర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛత హి సేవపై అవగాహన కొరకు బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** చారం మున్సిపల్‌లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. బైక్ ర్యాలీని జోడిమెట్ల చౌరస్తా నుండి అన్నోజిగూడ నారపల్లి వరకు నిర్వహించారు. పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గియుండాలని అన్నారు. తమ ఇంటితో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా తమ వంతు తోడ్పటునందించాలని అన్నారు. బైక్ ర్యాలీలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సుర్వీ రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, నాయకులు ఆకిటి బాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఏసి చైర్మన్‌గా డి. వెంకటయ్య ఏకగ్రీవ ఎన్నిక



రామలింగేశ్వరాలయంంలో పాల్గొన్న కమిటీ సభ్యులు తదితరులు

**పూడూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** పూడూరు మండల కేంద్రం సమీపంలోని దామగుండం అడవి పరిరక్షణ జెఏసి చైర్మన్‌గా దేవనోనిగూడ వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవి పరిరక్షణకోసం శుక్ర వారం శ్రీరామలింగేశ్వరాలయం ఆవరణలో వివిధ రాజకీయపార్టీలు ,ప్రజా సంఘాల అద్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెఏసి చైర్మన్‌గా వెంకటయ్య, గౌరవ అధ్యక్షులుగా విజయ్ ఆర్యా క్షత్రీయ, మాజీ ఎంపిపి మల్లేశం, సునందబుగ్గన్న యాదవ్, విజయ లక్ష్మీ పండిత్‌లను ఎన్నుకున్నారు. కో ఆర్డినేటర్లుగా మంచన్‌పల్లి సత్యయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, రామన్న మాదిగ, ఎరాన్‌పల్లి శ్రీనివాస్, బస్వ శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, బుచ్చన్న, పీర్ మహ్మద్, గీతా మహేందర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, కేశవులు మంచన్‌పల్లి ఆనంద్, మల్లేష్, జంగయ్య, పూడూరు సుభాష్, యాదగిరి, రవినాయక్, శ్రీనివాస్, సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ దామగుండం అడవి పరిరక్షణకోసం కమిటీ సభ్యులతోపాటు వివిధ రాజకీయ పార్టీలతో కలిసి పనిచేసేందుకు కృషిచేస్తానని వివరించారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చౌడాపూర్ సెప్టెంబరు 27,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ అధ్యక్షతన, మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందజేయడం సంతోషకరమని, ఇప్పటికే ఉచిత కరెంట్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు లక్షల రుణమాఫీ, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అతి త్వరలోనే అర్హులకు డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి సత్యకుమార్, గ్రామకమిటీ అధ్యక్షుడు శివ కుమార్, నరేందర్, కృష్ణాజి ,కృష్ణ చారి, శేఖర్, రాజు గౌడ్, నర్సిములు, నాయకులు పాల్గొన్నారు.



కొండాలక్ష్మణ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్నఅభిమానులు



లక్ష్మణ్ బాపూజీకి పూలమాల వేస్తున్న నాయకులు



విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ తదితరులు



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**ఆమనగల్లు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని కొండా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి అధ్యక్షతన జరిగిన జయంతి వేడుకల్లో పద్మశాలి యువజన సంఘం, మార్కండేయ యువజన సంఘం, కొండా బాపూజీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళులు అర్పించారు. మామిడిశెట్టి రవి, అప్పం శ్రీను, గుర్రం కేశవులు, ఎంగలి రమేశ్, ఎంగలి రఘు, అవ్వారి శివ లింగం, గాజుల శ్రీను, వాసు, పాలాది శ్రీను, చెరుకురవి, ఎంగలి ప్రసాద్, గుర్రం కేశవులు, కోటఅశోక్, కోట వివేక్ ఉన్నారు.

**కడ్తాల్‌లో..**

**కడ్తాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీ సేవలు మరువలేనివని, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటాలలో ముందుండి నడిపించిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువురు బిఆర్ఎస్ నేతలు అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మనర్సింహరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, రైతు డైరెక్టర్ నరసింహ, మాజీ వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, మూడ అశోక్, నాయకులు సిద్దిగారి చెన్నయ్య, బ్రహ్మచారి, మూడ వెంకయ్య, పాండు, నేత, శేఖర్, నేత అశోక్‌రెడ్డి, భూపాల్, గూడెపు మహేష్, వెంకటేష్, మహేష్, సురేష్, కృష్ణ పాల్గొన్నారు.

**పరిగిలో..**

**పరిగి సెప్టెంబరు27,ప్రభాతవార్త :** పరిగి పురపాలక సంఘం కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులర్పించారు. పరిగిమున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ మాట్లాడుతూ...స్వాతంత్ర సమర యోధుడు, తెలంగాణ తొలి, మలి ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి , రాష్ట్రానికి వారు చేసిన సేవలు స్మరించుకోవాలని, తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కీలకపాత్ర పోషించాడని, రాజకీయ నాయకుడిగా ఉద్యమ కారుడిగా రాష్ట్ర ప్రజలకు బాపూజీ ఆదర్శ నీయమని అన్నారు. కౌన్సిలర్లు, పురపాలకఅధికారులు, పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో..**

**షాద్‌నగరు, ప్రభాతవార్త, సెప్టెంబరు 27:** షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.



లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, సిబ్బంది

లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఆయనను స్మరించుకున్నారు. బాపూజీ జీవితం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ స్వయం పాలన కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటాలు నడిపిన తొలితరం ఉద్యమనేతగా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి అజరామరమన్నారు. ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, సలేంద్రం ఈశ్వర్ రాజు, రేటికల్ నందీ శ్వర్, నాయకులు నడికుడ యాదగిరి యాదవ్, యాదగిరి, మున్సిపల్ సిబ్బంది, మేనేజర్ నయీంషా, సీనియర్ అసిస్టెంట్లు రమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**సమాజానికి మంచి చేయకపోయినా పర్వాలేదు చెడు మాత్రం చేయొద్దు**

సమాజానికి ఎవరైనా సరే మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చెడు మాత్రం చేయొద్దని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పద్మశాలి సంఘం ఆద్వర్యంలో పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, ప్రతాప్‌రెడ్డి, ఇతరపార్టీల నేతలు పూల మాలలు వేసి పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... పద్మశాలి సంఘం నేతల ఆధ్వర్యంలో కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగు తున్నాయన్నారు. నేటిసమాజంలో, స్వార్థాలు పెరిగి పోయాయని అన్నారు. ఆనాడు ఎంతో త్యాగ నిరతితో పోరాటాలు చేసి నేడు ప్రజానీకానికి స్వేచ్ఛ లభించేలా చేసిన మహనీయుల వల్లనే నేడు ప్రశాంతంగా జీవిస్తున్నామని శంకర్ అన్నారు. రాజకీయాలు నేటి పరిస్థితుల్లో భ్రష్టు, పాలకులు కూడా స్వార్థంతో ఆలోచించకుండాత్యాగ నిరతితో వ్యవహరిస్తే సమాజం బాగు పడుతుందని అన్నారు.

## రైతులు రుణాలు సకాలంలో చెల్లించాలి



పెద్దేముల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ లక్ష్మారెడ్డి

**పెద్దేముల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రైతుల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని, రెండు పర్యాయములు తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మెన్‌గా కావడం తాను అదృష్టంగా భావిస్తున్నాని చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. శుక్ర వారం పెద్దేముల్ మండలం తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘ ఆవరణలో నిర్వహించిన మహాజనసభకు పి.లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తేనే సంఘం అభివృద్ధిసాధ్యమని అన్నారు. చిరువ్యాపారులు అభివృద్ధి చెందెందుకు సొసైటి ద్వారా రుణాలను ఇప్పించడం జరిగిందని అన్నారు. తట్టెపల్లి సొసైటిని అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. వైస్ చైర్మెన్ అంజయ్య మాట్లాడుతూ రుణమాఫి కాని రైతుల పక్షాన పోరాడేందుకు తాము సిద్ధమేనని అన్నారు. సీఈఓ రాజ మౌళి, పాలకవర్గ సభ్యులు యం.నరేందర్, ఉప్పరి మల్లేశం, జే. హన్మంతు, ఎస్.మొగులప్ప, ఆర్.శంకర్, పి.శ్రీరామ్ రైతులు కొండపురం గోపాల్, అంజయ్య, సంజీవ్, బాల్‌రాజ్‌గౌడ్, మట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రతి రైతుకు రుణమాఫి చేయాలి : రైతులు**

కటాప్ తేది పేరిట కొర్రీలు పెట్టకుండా ప్రతి రైతుకు రుణమాఫి చేయాలని రైతులు ఏసప్ప, రాములు, సంజప్ప, అంజయ్య తదితరులు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. పీఏసిఎస్‌లో నిర్వహించిన మహజన సభకు రైతులు హాజరై పలు డిమాండ్లను సభ దృష్టికి తీసుకొచ్చారు.

## రాచకొండమైలారం పిఎసిఎస్‌కు బెస్ట్ అవార్డు



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న సంఘం చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు27, ప్రభాతవార్త:** రాచకొండమైలారం (దండుమైలారం) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 2023-24కు ఏడాదిలో రుణాలను సరైన సమయంలో వసూలు చేసినందుకు గాను బెస్ట్‌రీకవరి అవార్డు లభించిందని సంఘం చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్ర వారం సంఘం సర్వసభ్య సమావేశం కార్యాలయ ఆవరణలో చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. సంఘం నుండి రైతులకు రూ.4కోట్ల పంట రుణాలు, రూ.1.5 కోట్లు దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందించినట్లు చెప్పారు. సంఘంలో తీసుకున్న రుణాలు రైతులు సరైన సమయంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పాటనందియ్యాలని కొరారు. అదేవిదంగా ప్రభుత్వం సంఘా నికి మూడున్నార ఏకరాల భూమిని కేటాయించినట్లు ఆ భూమిలో ప్రజలకు ఉప యోగపడేలా ఓ ఫంక్షన్‌హాల్, గోదాం నిర్మించనున్నట్లు చెప్పారు. సహ కార సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న అధికారి సరస్వతికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. సంఘం డైరక్టర్లు నర్ర అయ్యప్ప రెడ్డి, గుండముని బాలరాజ్, మంచాల అంజమ్మ, సార్ల మైసయ్య, దొండ యాదిరెడ్డి, జిలకపల్లి ప్రభాకర్ రెడ్డి, బొడ్డు శ్రీకాంత్‌రెడ్డి, సెక్రెటరీ ధన్‌రాజ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో సేవలను సద్వినియోగం చేసుకోండి



సభలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్‌గంప వెంకటేశ్‌గుప్త

**ఆమనగల్లు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా సింగిల్ విండో సేవలందిస్తుందని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. రైతన్నలకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, రుణాలు అందిస్తూ వ్యవసాయరంగాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయం చైర్మన్ ఛాంబర్‌లో మహాజన సభ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తతోపాటు పాలకవర్గం పాల్గొని పలు అంశాలపై చర్చించారు. వరిధాన్యంకు గిట్టుబాటు ధర అందించేందుకు సింగిల్ విండో ఆధ్వర్యంలో వచ్చే అక్టోబర్ మాసంలో కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, క్వింటాలుకు రూ. 2320 మద్దతు ధర ఉంటుందని ఆయన వివరించారు. అలాగే సన్నరకం వడ్ల ప్రోత్సాహం క్రింద రూ.500 అదనంగా అందివనున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ భూమి కల్గిన యజమానులకు ఐటీ రిటర్న్ లేకుండా విదేశీ రూ. 40 లక్షల వరకు విద్య, రూ. 10లక్షల గృహ రుణాలను డీసీసీబీ ద్వారా అందిస్తున్నట్లు గంప వెంకటేశ్‌గుప్త వివరించారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలో 388 మంది రైతులు రుణమాఫీ పథకంకు ఎంపి కయ్యారని, అందులో 215 మంది రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ లబ్ది పొందారని అన్నారు. మిగతా 173 మంది రైతులకు త్వరలోనే రుణ మాఫీకానున్నదని ఆయన చెప్పారు. సింగిల్ విండో ద్వారా అందుతున్న సేవలను రైతన్నలు సద్విని యోగం చేసుకోవాలని గంప వెంకటేశ్‌గుప్త కోరరు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, సభ్యులు జోగు వీరయ్య, శ్రీపాల్, వెంక టయ్య, సేవ్య, దోల్య, చేగూరి వెంకటేశ్, గడిగే చెన్న మ్మ, ఎనమల జంగమ్మ, డీసీసీబీ మేనేజర్ గోపాల్, సీఈఓ గోరటి దేవేందర్, సిబ్బంది అల్లాజీ, పద్మాకర్‌రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

## ప్రజలకు, కార్యకర్తలందరికి అందుబాటులో ఉంటా



నాయకులతో మాట్లాడుతున్న మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందరికి అందుబాటులో ఉంటానని, ఎవ్వరు అధైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిఅన్నారు. శుక్రవవారం ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ప్రతి సోమవారం, శుక్రవారం పార్టీ కార్యలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. దేవిదంగా పార్టీ నేతలతో పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బుగ్గరాములు, మున్సిపాలిటీ అధ్యక్షులు అల్వాల వెంకట్‌రెడ్డి, నాయకులు అకుల యాదగిరి, క్యామ శంకర్ తదితరులున్నారు.

## కళాశాలలో ప్రపంచ పర్యాటకదినోత్సవం




పర్యాటక దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న కళాశాల అధ్యాపకులు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ఆధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. సమన్వయకర్త డాక్టర్ సి.వి పవన్ కుమార్, ఇంచార్జి ప్రిన్సిపల్ కృష్ణ, అధ్యాపకులు సురేష్, నరేందర్‌రెడ్డి ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ద్వార ఇబ్రహీం పట్నం పరిసర పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి తెలియచేయాలని సూచించారు. డా॥ డి.వి రావు, డా॥ రకేష్, భవాని, నీలిమా, మాధవి, రవికుమార్, యువటూరిజం క్లబ్ విద్యార్థి సమన్వయ కర్త శివ కుమాలున్నారు.

## దేవర సినిమా విడుదలపై అభిమానుల సంబరాలు



ఎన్టీఆర్ చిత్రపటానికి గజమాల వేస్తున్న అభిమానులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 27) :** దేవర చిత్రం విడుదల సందర్భంగా స్థానిక రామకృష్ణ థియేటర్‌లో ఉదయం బెనిఫిట్ షోలో ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు పాలకొండ రజనీగౌడ్ ఆధ్వర్యంలో అభిమానులందరు సినిమా చూసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ నటిస్తున్న 30వ సినిమా దేవర విడుదలైంది. ఎన్టీఆర్ చిత్రపటానికి కుంకుమ తిలకం దిద్ది గజమాలతో అలంకరించి పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. అందె రాజు, శ్రీధర్, వెంకట్, ఎన్టీఆర్ యువసేన కార్యవర్గం జి.రవి, కుడుముల బాల్‌రాజ్, అందె జంగరాజ్, సలీం, సత్యం, ఇస్నాతి కృష్ణ, బబ్లు, రామస్వామి, ఆంజనేయులు, బక్కనినరేష్, దేవా, వెంకట్, నర్సింగ్‌రావ్, చంటి, విజయ్, ఆరీఫ్, రాము, సురేష్, థియేటర్ యాజమాన్యం, అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు



షాబాద్‌లో సభ్యత్వ నమోదులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**షాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** దేశ ప్రగతి బీజేపీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిర్మలాపూర్, మక్తగూడ, నాగర్‌గూడ, దేవునిగడ్డ గ్రామాల్లో పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పీసరి సతీష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి మాణయ్య, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్‌లతో కలిసి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేవిధంగా చూడాలన్నారు. బీజేవైఎం మండల అధ్యక్షులు మహేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రవిగౌడ్, దళిత మోర్చా అధ్యక్షుడు మహేందర్, నాయకులు విజయ్, రవిచారి, రాజు, సతీష్, సురేష్, సుమన్, విఠలయ్య, ఆశోక్, ఆయా గ్రామాల గ్రామస్థులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి



స్కూల్ బ్యాగ్స్, యోగా మ్యాట్లు అందజేస్తున్న పరిగి మాజీ జడ్పీటీసీ

**షాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈవో లక్ష్మణ్, ఎల్గొండగూడ మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్గొండగూడ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి అంకిత ఫౌండేషన్ ద్వారా పరిగి మాజీ జడ్పీటీసీ చంద్రయ్య స్కూల్ బ్యాగులు, యోగా మ్యాట్లు, చెప్పులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రభుత్వ పాఠశాలలను పరిక్షించి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అయితే ఇంటర్, డిగ్రీచదివిన వారేపాఠాలు బోధిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో అయితే బీఈడీ చదివిన వారు బోధిస్తారన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత ఉపాధ్యా యులపైనే ఉంద న్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అటు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసు కురా వాలన్నారు. ఇంత గొప్ప మనసున్న దాత మాజీ జడ్పీటీసీ చంద్రయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు ఆంజనేయులుగౌడ్, రవీందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీబుగ్గరామేశ్వర స్వామి దేవస్థానంకు ధర్మకర్తల కమిటీ ఏర్పాటుకు ఆహ్వానం...

**షాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** శ్రీ బుగ్గరామేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల కమిటీ ఏర్పాటుకు దేవాదాయ శాఖ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎండోమెంట్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో ఉన్న శ్రీబుగ్గరామేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చే నెల అక్టోబర్ 16వ తేదిలోపు ఆసక్తి కలిగిన వారు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో తమ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఎండోమెంట్ అధికారి శ్రీనివాసులు ఫోన్ నెం.9396451009కు సంప్రదించాలన్నారు.